క్లుప్తంగా

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

ఎల్లారెడ్డిపేట: సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రహదారి రాగట్లపల్లి, వెంకటాపూర్ మధ్య ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వెంటనే స్పీడ్ బ్రేకర్లు, జీబ్రాలైన్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్అండ్‌బీ ఈఈకి సూచించారు. మండలంలోని నారాయణపూర్‌కు చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ సోదరుని కుమారుడు షేక్ అవేజ్, అతని స్నేహితుడు షేక్ అఫ్రోజ్ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబాలను పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెన్డే శ్రీను, మాజీ జెడ్పీటీసీ ఏలూరు రాజయ్య, బండారి బాల్‌రెడ్డి, పడిగల రవీందర్‌గుప్తా, పందిర్ల లింగంగౌడ్, గంట వెంకటేశ్‌గౌడ్, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, గుర్రపు రాములు తదితరులు ఉన్నారు.

కారు డ్రైవర్‌పై కేసు

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌కు చెందిన నీరంక శేఖర్ ఈనెల 29న తన బైక్‌పై అల్మాస్‌పూర్ నుంచి సిరిసిల్లకు వెళ్తున్నాడు. వెంకటాపూర్ శివారులో పెద్దూరుకు చెందిన పులి సాగర్ తన కారుతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కుడికాలు మోకాలుకు తలకు తీవ్ర గాయాలు కాగా.. 108లో సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. వరుసకు తమ్ముడైన సతీశ్ ఫిర్యాదుతో కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రొబేషనరీ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

6న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

కోనరావుపేట: రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న యువతీయువకులకు మే 6న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల లోపు దరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

మొక్కలు ఎండుతున్నా పట్టని అధికారులు

వేములవాడరూరల్: హరితహారంలో నాటిన మొక్కలు ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన చెరుకు రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి గ్రామంలో సీసీ రోడ్లకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీరు అమ్ముకుంటున్న ఎంపీడీవో మొక్కలకు మాత్రం నీరు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. ఎంపీడీవోను వివరణ కోరగా.. దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే సమస్యను పరిష్కరిస్తానని, ఎలాంటి నిర్లక్ష్య సమాధానం చెప్పలేదని తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన నాయకులు



ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుచ్చిలింగు సంతోష్‌గౌడ్, దుపెట జనార్దన్, రాములు తదితరులున్నారు.

దేశీయ మూలిక వైద్య అవగాహన సదస్సు



సిరిసిల్లటౌన్: నెహ్రూనగర్ అంబాభవాని ఫంక్షన్ హాల్‌లో దేశీయ మూలిక వైద్య సంఘం ఆధ్వర్యంలో మూలికల అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ, ఫారెస్ట్ అధికారులు హరిప్రసాద్, అడ్వకేట్ ఆడేపు తదితరులు హాజరయ్యారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

వీర్నపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్–జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు సోమవారం నుంచి ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ తెలిపారు.







డీ'సెంటు'గా వాడేస్తున్నరు..

- ఆకర్షిస్తున్న పర్ఫ్యూం పరిమళాలు
- మార్కెట్‌లో పలు రకాలు లభ్యం
- ధర ఎంతైనా కొనేందుకు మక్కువ
- కొత్త ఫ్లేవర్స్ కోరుతున్న యువత
- మార్కెట్లో విరివిగా లభ్యత

సండే స్పెషల్



మార్కెట్లో బ్రాండెడ్ పర్ఫ్యూమ్స్, డియోడరెంట్స్

సిరిసిల్లటౌన్: అందమైన ఆహార్యంతోపాటు పది మందిలో ప్రత్యేకంగా కనిపించడానికి యువత ఇష్టపడుతున్నారు. ఇందుకోసం సుగంధ సౌందర్య సాధనాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. దేశీయ, విదేశీ బ్రాండెడ్ పర్ఫ్యూమ్స్, డియోడరెంట్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. శారీరక సుగంధ సాధనాలే కాకుండా మారిన నాగరికతలో ఇంట్లో, కార్లు, మీటింగ్ హాల్స్‌లో వినియోగం తప్పనిసరైంది. అన్ని వర్గాలవారు సుగంధ ద్రవ్యాలను కోరుకోవడం మూలంగా కిరాణ షాపు నుంచి మార్ట్‌ల వరకు వీటిని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో దేశీయ, విదేశీ సుగంధ సాధనాలకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణపై ఈవారం సండే స్పెషల్ స్టోరీ మీకోసం.

వన్నె తగ్గని దేశీయ సెంట్లు

మార్కెట్లో కోకొల్లలుగా వస్తున్న బ్రాండెడ్ పర్ఫ్యూమ్స్‌కు దీటుగా మన సంప్రదాయ, సాంస్కృతిక సుగంధ పరిమళాలకు వన్నె తగ్గలేదు. శుభకార్యాలు, దైవకార్యాల్లో సుగంధ పరిమళాలు పంచే సెంట్లు, అత్తర్లు వాడటం ఆనవాయితీగా ఉంది. ముస్లింలు, హిందువులు పూజలు, శుభకార్యాల్లో వీటిని తప్పకుండా వినియోగిస్తారు. ప్రస్తుత ట్రెండుకు తగ్గట్టుగా దేశీయ సెంట్లు, అత్తర్లలో భాకర్, ఫంటాసియా, జాస్మిన్, పాయిజన్, మ్యాక్సీ, హోప్, బ్రూట్, ముష్క్, థానా, ఫిర్దోజ్, జిల్, మ్యాగ్నెట్, రోజ్, గులాబ్, సాండల్ తదితర రకాలున్నాయి. ధర రూ.100 మొదలుకొని రూ.1,500 వరకు దొరుకుతున్నాయి.

ట్రెండింగ్‌గా పర్ఫ్యూమ్స్ వినియోగం

ఒకప్పుడు ప్రత్యేక రోజులు, పండుగల సందర్భంలో సుగంధ పరిమళాలను వినియోగించేవారు. ఐతే అత్తర్లు, సెంట్లు, పర్ఫ్యూమ్స్ ఇప్పుడు అన్ని రోజుల్లోనూ వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల ప్రజలు మరింతగా వినియోగిస్తున్నారు. అందుకే ఇళ్లలో హాల్స్, బెడ్రూమ్స్, లివింగ్ రూమ్స్, కార్లు, సినిమా హాల్స్‌తోపాటు ఎండాకాలంలో వినియోగించే కూలర్లలో కూడా పర్ఫ్యూమ్స్ వినియోగిస్తున్నారు. ఇక అందం, ఆహార్యానికి ప్రాధాన్యమిచ్చే యువత పర్ఫ్యూమ్స్ పరిమళాలు వినియోగించడానికి ఇష్టపడుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు దేహాన్ని పరిమళభరితంగా ఉంచుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

అదుర్స్.. పర్ఫ్యూమ్స్

ప్రస్తుతం పర్ఫ్యూమ్స్ వాడటం నేటి ప్రజలు ట్రెండ్‌గా ఫీలవుతున్నారు. అందరూ మార్కెట్లో లభిస్తున్న దేశీయ, విదేశీయ సెంట్లు, అత్తర్లు, సుగంధ పౌడర్లు వినియోగిస్తూ అదుర్స్ అంటున్నారు. గుడ్ మార్నింగ్, సీక్రెట్, డైపాగ్, యాడ్లీ, వైల్డ్‌స్టోన్, జాజ్, స్వీట్‌హార్ట్, స్ప్రెకర్, సంతూర్, ఎనర్జీ, థౌజెండ్, కేఎస్, పార్క్‌ఎవెన్యూ, ఆక్సీ లెజెండర్, డెనీవర్, ఓజోన్, సెయింట్‌జోన్, డీవోచ్, ఆర్‌సీ, అడిదాస్, రీబాక్, పోలో, ఆరోమా, పింక్, బెర్రీ, ఎక్సా, ఈవా తదితర రకరకాల మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడుతున్నరు



పర్ఫ్యూమ్స్ వినియోగం పెరిగింది. వేసవిలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. లేడీస్, జెంట్స్ కోసం ప్రత్యేకంగా పర్ఫ్యూమ్స్, డియోడరెంట్లు వస్తున్నాయి. ఇళ్లతోపాటు కార్లు, కూలర్లలో పర్ఫ్యూమ్స్ కావాలని కోరుతున్నారు. బ్రాండెడ్‌తోపాటు దేశీయ సెంట్లు కూడా అమ్ముడుపోతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడుతున్నరు.

– కిరణ్, సూపర్‌మార్ట్ నిర్వాహకుడు

రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది



తేలిక సువాసన వెదజల్లే సెంట్‌ను ఇష్టపడతా. బయటకి వెళ్లేటప్పుడు రెగ్యులర్‌గా స్ప్రే చేసుకుంటా. రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. పర్ఫ్యూమ్ గుబాళింపులు పది మందిలో ప్రత్యేకంగా ఉంచుతాయి. లోకల్‌గా అన్ని రకాల సెంట్లు లభిస్తున్నాయి.

– తిరుపతి, ఎస్‌బీఐ మేనేజర్, సిరిసిల్ల

జాగ్రత్తలు పాటించాలి



ఇల్లు, హాస్పిటల్‌లో ఎయిర్ ఫ్రెషనర్ వాడతా. గదులు, కార్లలో ఇతరుల నుంచి దుర్వాసన రాకుండా పర్ఫ్యూమ్ దోహదం చేస్తుంది. మంచి సువాసనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఐతే ఆస్తమా, అలెర్జీ ఉన్నవారు పర్ఫ్యూమ్స్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలి.

– డాక్టర్ సురేశ్, పిల్లల వైద్య నిపుణుడు, సిరిసిల్ల

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో విప్

రుద్రంగి: దేగావత్‌తండా గ్రామంలో జరిగిన శ్రీఅభయాంజనేయ లక్ష్మణ సమేత ప్రసన్న సీతారామచంద్రస్వామి, ఏకశిల ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి విప్ ఆది శ్రీనివాస్, కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ హాజరయ్యారు. వారికి తండావాసులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవాలు

ముస్తాబాద్: కొండాపూర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, ఆఖండ స్థాపన, దీక్షాధారణ, అంకురార్పణ, మదనాగ్ని, అగ్ని ప్రతిష్ఠాపన చేశారు.



పూజలు చేస్తున్న విప్

శ్రీవేంకటేశ్వర దీక్షలు ప్రారంభం



బోయినపల్లి(చొప్పదండి): తడగొండ గ్రామ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవేంకటేశ్వర దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 8 నుంచి స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు జరుగుతాయి.

రైతుపై ఫిర్యాదు

రుద్రంగి: మండల కేంద్రంలోని సూరమ్మ ప్రాజెక్టుకు వెళ్లే శ్రీపాద ఎల్లంపల్లి వరద కాలువలో భూమి నష్టపోతున్న బాధితులు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. బాధితులకు ధర్మసమాజ్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. బాధితులు మాట్లాడుతూ.. నష్టపరిహారమివ్వాలని అడిగినందుకు అధికారులు తమపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని బాధితుడు ఉదయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మసమాజ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీశ్ మాట్లాడుతూ.. సూరమ్మ ప్రాజెక్ట్ కాలువ పనుల్లో భాగంగా ముంపునకు గురవుతున్న భూమికి నష్టపరిహారం అడగడమే రైతు చేసిన నేరం అన్నట్టుగా అధికారులు రైతుపై ఫిర్యాదు చేయడం చాలా అన్యాయమన్నారు.



మాట్లాడుతున్న ఉదయ్

సెలవులో పంచాయతీ కార్యదర్శి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): బద్దెనపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు. ఇటీవల ఆమె కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక లేఖ రాసి ఇంటి నుంచి వెళ్లిపోయి తండ్రితో కడప జిల్లా నుంచి ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే. పది రోజులుగా ఆమె సెలవులోనే ఉన్నారని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ తెలిపారు. మరో పది రోజులు సెలవును పొడిగించాలని కోరినట్లు పేర్కొన్నారు.

వేడుకలకు రావాలని ఆహ్వానం

ఎల్లారెడిపేట: అల్మాస్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహిస్తున్న సిద్ధోగం, రేణుక ఎల్లమ్మ కల్యాణ వేడుకలకు హాజరు కావాలని ప్రముఖ ఎన్నారై రాదారపు సత్యంకు గౌడ సంఘం సభ్యులు శనివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నర్సాగౌడ్, నాయకులు బొమ్మకంటి భాస్కర్, నంది కిషన్ ఉన్నారు.

ఇసుక రీచ్‌లకు అనుమతులివ్వండి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): పదిర, నారాయణపూర్ గ్రామాల్లో ఇసుక రీచ్‌లకు అనుమతులివ్వాలని కోరుతూ శనివారం రెండు గ్రామాల ప్రజలు, ట్రాక్టర్ యజమానులు తహసీల్దార్ సుజాతను కోరారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

ఇల్లంతకుంట: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వెచరేణి గ్రామంలో ఆంజనేయస్వామి గుడిలోకి ప్రవేశించి అపవిత్రం చేశాడని అమాయక దళిత యువకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా దళిత సంఘాల నాయకుడు పసుల వెంకటి డిమాండ్ చేశారు. శనివారం ఇల్లంతకుంటలో మాట్లాడారు. మంద రాజు, కడగండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

రాహుల్ పోరాటంతోనే కులగణన

సిరిసిల్లటౌన్: ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ పోరాట పటిమతోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయించడానికి నిర్ణయించిందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోగుల దేవరాజురెడ్డి అన్నారు. శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పాత్తూరి శివగౌడ్, నల్ల శ్రావణ్, పైసా ఆంజనేయులు, సబ్బని వేణు, సాధుపల్లి అఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభ విజయవంతం చేయాలి

గంభీరావుపేట: ఈనెల 12న తంగళ్లపల్లిలో నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నాగరాజు కోరారు.


పేదలకు వరం సీఎంఆర్ఎఫ్



చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: పేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముస్తాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, గుండెల్లి శ్రీనివాస్, రంజానీ నరేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా పార్టీ



చెక్కు అందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఆపద సమయంలో కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. కోరుట్లపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త బర్కాటి ఎల్లవ్వ ప్రమాదవశాత్తు చనిపోగా.. ఆమె కుటుంబానికి పార్టీ తరఫున రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును శనివారం అందజేశారు. మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, లోకుర్తి బాలమల్లు, అందె సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ స్కిన్ పరీక్షలు

ఇల్లంతకుంట(మానకొండూర్): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్షయ రోగుల కుటుంబ సభ్యులకు స్కిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ జరుగుతుందని డాక్టర్ జీవనజ్యోతి తెలిపారు. ఇల్లంతకుంట పీహెచ్‌సీలో ప్రతీరోజు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ నాగరాజు, హెచ్‌ఈవో వెంకటరమణ, గిరిధర్, జైత్య, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కన్నవారి కలలు నిజం చేయండి



విద్యార్థుల నృత్య ప్రదర్శన

సిరిసిల్లకల్చరల్: నిత్య విద్యార్థిగా ఉంటూ భవిష్యత్తు కోసం ఉపయోగపడే పలు రకాల నైపుణ్యాల సాధనతో కన్నవాళ్ల కలలు నిజం చేసేందుకు విద్యార్థులు ప్రయత్నించాలని పలువురు వక్తలు అన్నారు. సిరిసిల్ల ఏసీ ఫంక్షన్ హాల్‌లో శివాని డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్ డే ఫెస్టివల్ నిర్వహించారు. అతిథిగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు గెంట్యాల భూమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ కొలనూరు శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ కోమటిరెడ్డి బాల్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు.

ధాన్యం తరలింపులో వేగం పెంచాలి



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట మండలాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం తరలింపులో జాప్యం చేయొద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి సూచించారు. కిష్టంపల్లిలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేసి నిల్వ చేసిన ధాన్యం బస్తాలను శనివారం పరిశీలించారు. సద్ది లక్ష్మారెడ్డి, గౌస్, శ్రీనివాస్, చెన్ని బాబు, పందిర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రైతులు ఆరుగాలం కష్టపడి పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తూకం వేయడంలో అంతులేని జాప్యం జరుగుతోందని, కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడారు. కోనేటి సాయిలు, దాసరి గణేశ్, యాదగిరి, ప్రదీప్‌రెడ్డి, రాజుకుమార్, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, రంజిత్, శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల సత్యం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సేకరించిన అధికారులు రైతులకు డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ నాయకులు కరెడ్ల రమేశ్‌రెడ్డి, చిట్నేని శ్రీనివాస్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇల్లంతకుంట: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించేందుకు లారీల కొరత ఏర్పడి ధాన్యం నిల్వలు అమ్ముడుపోక పేరుకుపోతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కోనబోయిన రఘు, ఎండీ సాదుల్, దమ్మని మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

సిరిసిల్లటౌన్: ఎస్సెస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన సిరిసిల్ల సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం విద్యాసంస్థల విద్యార్థులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు. కె.ఐశ్వర్య 572, బి.తరుణి 569, బి.లక్ష్మి 564, సచిత్ చరణ్ 562, పి.మయుఖ 561, డి.లక్ష్మిప్రసన్న 561, వి.అక్షర చైతన్య 560, ఆర్.అక్షయ 560 మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.



సిరిసిల్లటౌన్: విద్యార్థులను అభినందిస్తున్న విప్ శ్రీనివాస్

కోనరావుపేట: పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. నిజామాబాద్ పాఠశాలకు చెందిన పస్తం అక్షయ 560, లంబ మహేశ్ 555, ఎం.నవ్య 532 మార్కులు సాధించారు.

మర్తనపేటలో ఈనెల 7న జరగనున్న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవానికి రావాలని గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో విప్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు.

వేములవాడరూరల్: 10వతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బొల్లారం గ్రామానికి చెందిన విద్యార్థులను పవర్ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

తంగళ్లపల్లి: తాడూర్ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని శనివారం సన్మానించి పారితోషికం అందించారు. మండలస్థాయిలో మూడోస్థానం సాధించిన తాడూర్ విద్యార్థి వేల్పుల రేవంత్‌కు సిరిసిల్ల కోర్టు మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.వెంకటరమణారావు రూ.5,115 ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: అనాథలను చేరదీస్తూ దేశ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న రంగినేని ట్రస్ట్ సేవలు అభినందనీయమని జనవిజ్ఞాన వేదిక బాధ్యులు అన్నారు. ట్రస్టులో ఒకటో తరగతి నుంచి 10వతరగతి విద్యను అభ్యసించి ఇటీవల విద్యాశాఖ వెల్లడించిన పదోతరగతి ఫలితాల్లో 568 మార్కులు సాధించిన పోతుగంటి మణికంఠను జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. రిటైర్డ్ ఎంఈవో సి.రామరాజు, సంపతి రమేశ్, పారం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ఎదగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలో పదోతరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను శనివారం ఎమ్మార్సీలో సన్మానించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

బోయినపల్లి(చొప్పదండి): బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల విద్యార్థులు తడగొండ గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం స్వచ్ఛతాహీ సేవా నిర్వహించారు. గ్రామంలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఎస్ఎస్ఎస్ అధికారులు అరుణ్‌బాబు, మాధవి, సహాయ అధ్యాపకులు ప్రియదర్శిని, సతీశ్ ఉన్నారు.



పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఎల్లారెడ్డిపేట: చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించే పోషకాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని ఫౌండేషన్ చారిట్రబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, సీఈవో దుర్గాప్రసాద్ అన్నారు. రాజన్నపేటలో శనివారం ఫౌండేషన్ సభ్యులు గ్రూప్‌లుగా విడిపోయి గ్రామస్తులకు పోషకాలను పంపిణీ చేశారు. జిల్లా ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, న్యూట్రిషన్ మోటివేషన్ స్పీకర్ శ్రీనివాస్, జోగుపాల్, సురేశ్, సాగర్, మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరం

తంగళ్లపల్లి: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా శాఖ, అపోలో డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఉచిత మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ మాట్లాడుతూ.. 100 మందికి ఉచితంగా షుగర్, కొలస్ట్రాల్ పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం బీజేపీ మండల నాయకులు క్షీరాభిషేకం చేశారు. జనగణనతోపాటు కులగణనకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. భూమల్ల అనిల్‌కుమార్, బత్తిని సాయిగౌడ్, నాగసముద్రాల సంతోష్, మేకల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం



మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అలుపెరగని పోరాట పటిమతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. శనివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. మట్టి శ్రీనివాస్, ముగ్దం అనిల్, గాజుల మహేశ్, షేక్ అఫ్రోజ్, కొండి నవీన్, రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.